TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 76 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.10.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# స్థానికానికి బ్రేక్...బీసీ రిజర్వేషన్ జీవో 9, ఎలక్షన్ నోటిఫికేషన్‌పై స్టే




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించింది. బీసీ రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ వ్యతిరేకమనీ, రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా రిజర్వేషన్ల పెంపు నిర్ణయం తీసుకుందంటూ దాఖలైన పలు వ్యాజ్యాల్లో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 'స్టే' కారణాలతో పూర్తి ఉత్తర్వులు ఇస్తామని తెలిపింది.సామాజిక కార్యకర్త బుట్టెంగారి మాధవరెడ్డి, పెద్దపల్లి జిల్లా మహాముత్తారం మండలం, కమ్మపల్లి గ్రామానికి చెందిన సముద్రాల రమేష్, సిద్ధిపేట జిల్లా కొండూరుకు చెందిన జల్లపల్లి మల్లవ్వ, నల్లగొండ జిల్లా చింతపల్లికి చెందిన గోరటి వెంకటేష్ ఇతరులు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లలో ప్రతివాదులైన బీసీ సంక్షేమ, పంచాయతీ రాజ్, సాధారణ పరిపాలన, న్యాయ శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది.

పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. నాలుగు వారాల్లోగా తమ వాదనలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. ప్రభుత్వం వేసే కౌంటర్లల్లోని అంశాలపై అభ్యంతరాలు ఉంటే పిటిషనర్లు రిప్లై కౌంటర్లను రెండు వారాల్లోగా దాఖలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ప్రధాన పిటిషన్లను విచారణకు అనుమతిచ్చింది. ఈ కేసుల్లో ఇంప్లీండ్ అయిన 30 పిటిషన్లను విచారిస్తామని పేర్కొంది. ఎన్నికలను నిలిపివేస్తూ స్టే ఉత్తర్వుల జారీకి కారణాలను వివరిస్తూ, పూర్తి వివరాలతో తర్వాత మధ్యంతర తీర్పును వెలువరిస్తామని ప్రకటించింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జిఎం మొహియుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.

ఏజీ వాదనలు

ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు వాదనను అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్‌రెడ్డి, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది రవివర్మ కుమార్ వాదనలు వినిపించారు. కులగణన, రాష్ట్ర జనాభా, పెరిగిన బీసీల జనాభా, సామాజిక న్యాయం, డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు, అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు ఆమోదం తెలుపడం, గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపడం, అక్కడ పెండింగ్ ఉండటం వంటి అన్ని విషయాలను ఆయన న్యాయస్థానానికి వెల్లడించారు. నిర్ణీత సమయంలోపు బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోనందున దాన్ని ఆమోదించినట్టే పరిగణించాలని చెప్పారు. ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందనీ, అది షెడ్యూల్ మాత్రమేనన్న పిటిషనర్ల వాదన వాస్తవం కాదన్నారు. రాజ్యాంగంలోని 243 (ఓ) ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక ఎన్నికల ప్రక్రియలో కోర్టుల జోక్యానికి వీల్లేదన్నారు. పిటిషనర్లు జీవో 9ని మాత్రమే సవాల్ చేశారనీ, ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేయలేదని గుర్తు చేశారు.

పెంచిన బీసీ రిజర్వేషన్లతో కలిపి మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరడం వల్ల ఎవరికీ ఎలాంటి నష్టం జరగదన్నారు. రాష్ట్రంలో ఎస్టీలు 10.43 శాతం, ఎస్సీలు 17.42 శాతం, బీసీలు 57.6 శాతం చొప్పున ఉన్న జనాభా రిజర్వేషన్ల మొత్తం 50 శాతానికి మించరాదనే వాదన అన్యాయమన్నారు. ఈ మూడు వర్గాల జనాభాకు 67 శాతం రిజర్వేషన్లు అమలు చేశాక మిగిలిన 33 శాతం పదవులను కేవలం 15 శాతం ఉన్న ఉన్నత కులాలకు దక్కడం అనేది కూడా అన్యాయమేనన్నారు. ఇప్పటి వరకు 50 శాతం పదవులను 15 శాతమున్న అగ్ర కులాల వాళ్లు అనుభవిస్తున్నారనీ, ఈ నేపథ్యంలో ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంపుదల చేయడం వల్ల వచ్చే నష్టమేమీ రాదని వాదించారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ యథాతథంగా కొనసాగాలనీ, ఎలాంటి మధ్యంతర స్టే ఆదేశాలు జారీ చేయవద్దని కోరారు.

స్టే ఇవ్వండి-పిటిషనర్ల వాదన

పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాదులు మయూర్‌రెడ్డి, జె.ప్రభాకర్, కె.వివేక్‌రెడ్డి ఇతరులు వాదనలు వినిపిస్తూ, పంచాయతీరాజ్ చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆ శాఖ కార్యదర్శి జీవో 9ని జారీ చేయడంతో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరిందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టానికి, సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధమన్నారు. కోర్టు తీర్పుల ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్నారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలు, సుప్రీంకోర్టు తీర్పులను ప్రస్తావించారు. 1987లో 44 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే నాటి ఉమ్మడి ఏపీ హైకోర్టు కొట్టేసిందన్నారు. ఏకసభ్య కమిషన్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ ప్రజలకు తెలియకుండా నిర్వహించిన సర్వే చెల్లదన్నారు.

బీసీ జనాభా బాగా పెరిగినందున రిజర్వేషన్లు పెంచినట్లు ప్రభుత్వం చెబుతోందనీ, రాష్ట్రంలో ఎస్సీలు, ఎస్టీల జనాభా కూడా పెరిందనీ, వారికి మాత్రం రిజర్వేషన్లు పెంచలేదన్నారు. 2024నాటి బీసీ జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కలకు 2011 గణాంకాలనే ప్రామాణికంగా తీసుకోవడం ద్వారా వారికి తీరని అన్యాయం చేసిందన్నారు. ఇరుపక్షాల వాదనల అనంతరం హైకోర్టు, జీవో 9, అందుకు అనుగుణంగా వెలువడిన ఎన్నికల నోటిఫికేషన్ల అమలును నిలిపివేస్తూ స్టే ఆదేశాలిచ్చింది. ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నోటీసులిచ్చింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

# ఉద్యానపంటల ఉత్పత్తి పెంపే లక్ష్యం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉద్యాన పంటల ఉత్పత్తిని పెంచేందుకు 2030 వరకు అనుసరించాల్సిన లక్ష్యాలను ఈ ప్రణాళికలో పేర్కొన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన 'తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక-2035'ను గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డి. రాజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. రాబోయే ఐదేండ్లలో 1.32 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు, 2.45 లక్షల ఎకరాల్లో కూరగాయల పంటల విస్తీర్ణం, దిగుబడులు, ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా ప్రణాళికలో నిర్దేశించారు. వచ్చే ఐదేండ్లలో రూ. 921.40 కోట్లు సాగు పెట్టుబడిగా, అలాగే రూ. 942.50 కోట్లు డ్రిప్ కోసం పెట్టుబడిగా కేటాయిస్తే, ఒక్క రూపాయి పెట్టుబడికి నాలుగు రూపాయల లాభం పొందే అవకాశం ఉందని ప్రణాళిక పేర్కొంది. ఈ విశ్వవిద్యాలయం రూపొందించిన రకాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రస్తుత విస్తీర్ణంలో అమలు చేయడం వల్ల ఏటా రూ. 1,341 కోట్ల ఉత్పత్తి విలువను సాధించవచ్చని అంచనా వేసింది. వివిధ పంటల్లో మిగులు, ఉత్పత్తి లోటు ప్రాతిపదికగా కార్యాచరణను అమలు చేయాలనీ, మిగులు ఉత్పత్తి ఉన్న పంటలు, లోటు ఉత్పత్తి ఉన్న పంటలు గుర్తించి, వాటికి అనుగుణంగా విస్తీర్ణం పెంచడం, ఉత్పాదకత సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం, పంట యాజమాన్యం, మార్కెటింగ్ వంటి అంశాలను ప్రణాళికలో సమగ్రంగా వివరించారు. ఈ ప్రణాళిక పుస్తకాన్ని డాక్టర్ డి. రాజిరెడ్డి, డాక్టర్ ఎ. భగవాన్, డాక్టర్ జి.పి. సునంది తదితరులు రూపొందించారు.

# పెంచిన బస్‌చార్జీలు తగ్గించాలి



ముషీరాబాద్ : అమృత్ తెలంగాణ: ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల చార్జీల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఛలో బస్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, ముఠా గోపాల్, సికింద్రాబాద్ రెతిఫైల్ బస్టాండ్ నుంచి బస్సు భవన్‌కు ఆర్టీసీ బస్సులో వచ్చారు. అలాగే, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, మెహిదీపట్నం నుంచి ఆర్టీసీ బస్సులో బస్సు భవన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావును ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనే పోలీసులు నిలువరించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో వారు నడుచుకుంటూ బస్ భవన్‌కు చేరుకొని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

# అమెరికా, భారత్ మధ్య ఆర్థికవృద్ధికి సహకరించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అమెరికా, భారత్ మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు సానుకూల దృక్పథంతో రెండు దేశాల మధ్య సంబంధాల ను మరింత పెంపొందించేలా ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయటంతో పాటు అస్థిరతకు, అపార్థానికి దారి తీస్తాయన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. వారితో గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పాలకులు మారితే విధానాలు మార్చుకోవాల్సిన అవసరం లేదనీ, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం ఇప్పటికీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ ప్రపంచ నగరంగా అందరినీ ఆకర్షిస్తోందనీ, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాతో పోటీ పడుతోందనీ, ఇక్కడ మౌలిక సదుపాయాలు, తయారీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో ప్రపంచ ప్రమాణాలకు సవాలుగా ఉందని ఆయన అన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందనీ, 2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని చెప్పారు.

2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. హైదరాబాద్‌లో గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులు చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి పొరుగున ఉన్న ఏపీలో మచిలీపట్నం పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఉండేలా రవాణా సదుపాయాలు విస్తరిస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నుంచి చైన్నై వరకు, హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలున్నాయన్నారు. హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టామనీ, సిటీలో ఇప్పుడున్న మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను తెరుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

30 వేల ఎకరాల్లో హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్న ట్టు సీఎం తెలిపారు. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయనీ, మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలనీ, ఫ్యూచర్ సిటీలో పాలుపంచుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. 'చైనా ప్లస్ 1' వ్యూహానికి తెలంగాణ అత్యుత్తమ ఎంపికగా నిలుస్తుందనీ, అటువంటి భవిష్యత్తు ప్రణాళికలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని అన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏఐ సిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ఆలోచనలున్నాయని తెలిపారు. ఏఐ రంగంలో రాష్ట్రాన్ని దేశానికే స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలనే ప్రణాళికతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.

# ఆ ఘటన మరిచిపోయిన అధ్యాయం: బి.ఆర్.గవాయ్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: సుప్రీంకోర్టులో దాడి ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ స్పందించారు. తాము షాక్‌కు గురయ్యామని ఆయన పేర్కొన్నారు. సోమవారం సుప్రీంకోర్టులో సిజెఐపై ఓ న్యాయవాది షూ విసిరేందుకు యత్నించిన సంగతి తెలిసిందే. రెండు రోజుల తర్వాత ఆయన స్పందించారు. గురువారం సుప్రీంకోర్టులో సిజెఐ మాట్లాడుతూ.. దాడి ఘటనను " మరిచిపోయిన అధ్యాయం"గా అభివర్ణించారు. సోమవారం జరిగిన ఘటనపై తాము షాక్‌కు గురయ్యామని అన్నారు. తమ వరకు అది మరిచిపోయిన అధ్యాయమని అన్నారు. సిజెఐపై దాడి ఘటనను మరో జడ్జి ఉజ్వల్ భుయాన్ ఖండించారు. ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి. ఆయనపై దాడి జోక్ కాదని అన్నారు. జడ్జీలుగా ఇతరులకు సాధ్యం కాని పలు అంశాలను తాము సమర్థవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ ఘటన వాటిపై ప్రభావం చూపబోదని అన్నారు. సిజెఐపై దాడి ఘటన క్షమార్హనీయమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. ఆ ఘటనను మరిచిపోయిన అధ్యాయంగా పరిగణించిన సిజెఐ ఔదార్యం, ఉదారత ప్రశంసనీయమని అన్నారు.

# బీహార్ ఎన్నికల నిర్వహణపై ఈసీ కీలక ప్రకటన

హైదరాబాద్: బీహార్ అసెంబ్లీకి రెండు దశల్లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ నెలలో 6న మొదటి దశలో 121 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత అదే నెల 11న రెండో దఫాలో మిగిలిన అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. 14న పోలింగ్ ఫలితాలను ఈసీ వెల్లడించనుంది. ఇప్పటికే బీహార్ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల నిర్వహణపై సాధ్యసాధ్యాలపై పరిశీలించింది. తాజాగా ఈక్రమంలో పోలింగ్ నిర్వహణకు ప్రత్యేక ఎన్నికల అధికారులను నియమించడానికి కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా దాదాపు 4.53 లక్షల మంది పోలింగ్ సిబ్బంది, 2.5 లక్షల మంది పోలీసు అధికారులు, 28,370 మంది కౌంటింగ్ సిబ్బంది, 17,875 మంది మైక్రో అబ్జర్వర్లు, 9,625 మంది సెక్టార్ అధికారులు, కౌంటింగ్ కోసం 4,840 మంది మైక్రో అబ్జర్వర్లు, 90,712 మంది అంగన్‌వాడీ సేవాకార్యక్రమాలను కూడా నియమించనున్నట్లు ఈసీఐ తెలిపింది. 90,712 మంది బీఎల్ఓలు, 243 మంది ఈఆర్ఓలు సహా ఎన్నికల యంత్రాంగం ఓటర్లకు ఫోన్ కాల్ ద్వారా ఈసీనెట్ యాప్‌లోని బుక్-ఎ-కాల్ టు బీఎల్ఓ సౌకర్యం ద్వారా అందుబాటులో ఉంటుంది. డీఈఓ/ఆర్ఓ స్థాయిలో ఏదైనా ఫిర్యాదు, అభ్యంతరాలను నమోదు చేయడానికి కాల్ సెంటర్ నంబర్ (ఎస్‌టీడీ కోడ్) 1950 కూడా అందుబాటులో ఉందని గురువారం ఓ ప్రకటనలో ఈసీఐ తెలియజేసింది.

# నితి ఆయోగ్ "యూజ్ కేస్ చాలెంజ్"లో అదిలాబాద్‌కు బహుళ జాతీయ పురస్కారాలు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా పాలన అధికారి రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి అదిలాబాద్ జిల్లా మరోసారి తెలంగాణకు గౌరవాన్ని తీసుకువచ్చింది. »»Use Case Challenge - NITI for States కార్యక్రమం కింద అదిలాబాద్ జిల్లా విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం & పోషణ విభాగాల్లో సమర్పించిన నాలుగు వినూత్న యూజ్ కేసులు జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తెలిపారు. »»Improving Soft Skills among Students" అనే యూజ్ కేస్ Education థీమ్ కింద జాతీయ విజేతగా నిలిచి, ?2 లక్షల బహుమతిని అందుకుంది. ఈ కార్యక్రమం విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం వంటి సాఫ్ట్ స్కిల్స్‌ను పెంపొందించడంపై దృష్టి సారించింది. ఈ అవార్డు ద్వారా లినితి ఆయోగ్ యొక్క Aspirational Block Programme కింద నార్నూర్ మండలంలో అమలు చేసిన "ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్ ప్రోగ్రాం"లికు కూడా ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమం నార్నూర్ మండలంలోని అన్ని పాఠశాలల్లో విజయవంతంగా అమలై, విద్యార్థుల ఇంగ్లీష్ భాష పునాది బలపరిచే దిశగా పనిచేస్తోంది. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, రెండవ దశలో ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు విస్తరించనున్నారు. అదనంగా, ఇతర మూడు యూజ్ కేసులు ౦ విద్య, సామాజిక అభివృద్ధి మరియు ఆరోగ్యం & పోషణ విభాగాల్లో అప్రిషియేషన్ అవార్డులు పొందాయి. వీటికి ప్రతి ఒక్కదానికి ?1 లక్ష బహుమతి లభించింది. ఈ విజయాలు అదిలాబాద్ జిల్లా యొక్క వినూత్న ఆలోచనలు, సమగ్ర అభివృద్ధి, మరియు ఆధారపూర్వక పాలన పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ అవార్డులతో అదిలాబాద్ జిల్లా మరోసారి విద్యా రంగం , సామాజిక మార్పులో దేశంలోని ఇతర ఆశాజనక బ్లాకులకు మార్గదర్శకంగా నిలిచింది.

# అదిలాబాద్ లో నెలకొన్న పత్తి కొనుగోలు, మరియు జిన్నింగ్ పరిశ్రమల సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆదిలాబాద్ MLA పాయల్ శంకర్ న్యూ డిల్లీ నందు ఉద్యోగ్ భవన్ నందు కలిసి ఆదిలాబాద లోని నష్టం లో నడుస్తున్న జిన్నింగ్ పరిశ్రమలను కేంద్రం, మరియు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ళు లీస్ కు తీసుకొని పత్తి కొనుగోళ్ళు చేసి వాటిని ఆర్థికంగా ఆదుకోవాలి అని అన్నారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నష్టములో ఉన్న పరిశ్రమల నందు cci పెద్ద ఎత్తున కొనుగోలు చేసి వాటిని ఆదుకోవాలి అని అన్నారు, దీనికి స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఆదిలాబాద్ cci అధికారుల తో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటాం అని పాయల్ శంకర్ తో అన్నారు, విషయం తెలుసుకున్న జిన్నింగ్ పరిశ్రమల యజమానులు నేడు ఆదిలాబాద్ లోని mla క్యాంప్ ఆఫీస్ నందు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు దినేష్ మాటోలియా తో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నింగ్ పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్ చింతావార్, గణేష్ ముక్కావార్ , విలాస్, మౌనిష్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు...కండువాలు కప్పి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో నిత్యం చేరికలు జరుగుతున్నాయి. తాజాగా గురువారం బోనగిరి సంటెన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రూరల్ మండలం కార గ్రామం నుండి మాజీ ఉపసర్పంచ్ రాయి సిడం కాశీరాం, రాయి సిడం షేకు, మెస్రం లచ్చు తో పాటు బేలా మండలం పోనాల గ్రామం నుండి రిటైర్ టీచర్ కొడప భీంరావ్, కళ్యాణి , అరవింద్ వారితో పాటు పలువురు బీజేపీ, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అంతా కలసి ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామా

## హైకోర్టు స్టే తో సర్కారు కుటిల నీతి బయటపడింది..42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు..న్యాయబద్ధమైన వాటా కోసం బిజెపి పోరాటం..బిజెపి శాసనసభ పక్ష ఉపనేత పాయల్ శంకర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జీఓ 9 పై హైకోర్టు స్టే విధించడంపై స్పందించిన ఎమ్మెల్యే గురువారం మీడియాతో మాట్లాడారు.... 42% బీసీ రిజర్వేషన్లపై ఆనాడే తాను అసెంబ్లీలో చర్చించడం జరిగిందని, రిజర్వేషన్ అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని అసెంబ్లీలో చెప్పానని అయిన పట్టించుకోకుండా ప్రభుత్వం ఈ విషయాని పెడచెవిన పెట్టిందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, ఇలాంటి సమస్యలే మహారాష్ట్రలో, కర్ణాటకలో వచ్చిన ఉదాహరణలు సైతం తాను అసెంబ్లీ లో జరిగిందన్నారు. 42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందని పండిందన్నారు రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని వెల్లడించారు... కార్యక్రమంలో బిజెపి నాయకులు. లాలా మున్నా. సంతోష్. మయూర్ చంద్ర. దయాకర్. విజయ్ . దినేష్ మాటోలియా. భీమ్సేన్ రెడ్డి.రాందాస్. అశోక్ . సన్నీ. విశాల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాంకు కట్టుదిట్టమైన భద్రత

వనపర్తి :అమృత్ తెలంగాణ: జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై మున్సిపల్ అధికారుల దాడులు











అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 09: మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై దాడులు నిర్వహించి ఫ్రిడ్జ్ లో నిన్నటి నిల్వ ఉంచిన వెజ్ మంచూరియా చికెన్ మంచూరియా స్వాధీనం చేసుకొని డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగమున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఫ్రిజ్లో నిన్నటి మాంసం అన్నము నిల్వ ఉంచి తిరిగి మరుసటి రోజు వేడిచేసి ఇస్తున్నారని తెలిసిందనీ మా సిబ్బంది దాడులు నిర్వహించి చికెన్ మంచూరియా చికెన్ 65 వెజ్ మంచూరియా మిగిలిపోయిన అన్నం స్వాధీనం చేసుకొని డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందని తెలిపినారు. మెట్ పల్లి పట్టణ హెూటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ బేకరీలు రెస్టారెంట్లు అపరిశుభ్రమైన ప్రదేశాలలో ఉంచి వండినచో నిన్నటి మాంసం ను ఫ్రిడ్జ్ లో పెట్టి మరుసటి రోజు వేడి చేసి ఇస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని షాపు లైసెన్స్ ను రద్దు చేస్తామని షాప్ లైసెన్స్ లేకుండా షాపు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్,శ్రీకాంత్,ముజీబ్, నాయక్ పాల్గొన్నారు.

# సి ఎం పేషీ లో ఉద్యోగం వచ్చిన యువకునికి సన్మానం



అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 09: మెట్ పల్లి గంగాపుత్ర గుండ్ల సంఘం ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణానికి చెందిన ఆర్మూర్ శివ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అత్యంత కీలకమైన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నడిచేటువంటి (General Admini stration Department (G A D) డిపార్ట్మెంట్లో సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం వచ్చినందుకు మెట్పల్లి గంగా పుత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆర్మూర్ శివకుమార్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఎం సేపి లో ఉద్యోగం సాధించడం చాలా ఆనందకరమని మరింత ఉన్నత స్థానంలో ఉండాలని మన పట్టణ పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్మూర్ పోచయ్య,ఆర్మూర్ రాజేష్, తోపారం నాగయ్య, తోపారపు రాజేందర్, ఆర్మూర్ గంగారం,మగ్గిడి సురేష్, నవనంది రాజేందర్, వాలుగోటు నరేష్,ఆర్మూర్ నితీష్, గంగాపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు నారాయణకు మెట్ పల్లి లోని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి బిల్లులో రాయితీ కలిగిన హెల్త్ కార్డు అందించిన మెట్ పల్లి ప్రెస్ క్లబ్(ఐజేయు) సభ్యులు



అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 09: కోరుట్లలోని 6 వార్డు ఎకిన్ పూర్ చెందిన సీనియర్ జర్నలిస్టు గోరు మంతుల నారాయణకు.మెట్ పల్లి లోని కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రిలో బిల్లులో రాయితీ కలిగిన కలిగిన హెల్త్ కార్డును. గురువారంటీయూడబ్ల్యూజే( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా.అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నారాయణకు గత నెలలో ఆర్థిక సాయం అందించినట్లు.ఇప్పుడు ఆయనకు పట్టణంలోని ఓ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి చెందిన బిల్లులో రాయితీగల హెల్త్ కార్డును అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, సహాయ కార్యదర్శి పింజారి శివ,ఈసీ మెంబర్ కుర్ర రాజేందర్ లు తదితరులున్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం. 160 గంజాయి మొక్కలు స్వాధీనం

## నిందితుని అరెస్టు, రిమాండ్ తరలింపు.బహిరంగ మార్కెట్లో 16 లక్షల విలువ.

## ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అషోద గ్రామం లో పంటచేళ్లలో 160 గంజాయి మొక్కలు లభ్యం.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి. నిందితుడి వివరాలు : మిశ్రమ్ భుజంగరావు (20) s/o జంగు, అశోధా గ్రామం ఆదిలాబాద్ రూరల్ మండలం. గంజాయి ని జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కు పాదం తో అణచివేస్తుంది, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరిస్తూ గంజాయి రవాణా చేసిన, సేవించిన, పండించిన, వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలతో అణచివేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం అశోద గ్రామంలో భారీ ఎత్తున గంజాయి మొక్కలు పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ ప్రత్యేక బృందంతో నిందితుడు పంటచేలలో పత్తి పంట మరియు కంది పంట మధ్యలో గంజాయి మొక్కలను పెంచుతున్నగా వాటిని పట్టుకున్నట్లు తెలియజేశారు. బుధవారం గ్రామీణ మండలంలోని అశోద గ్రామంలో అంతర పంటగా సాగిస్తున్న 160 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితున్ని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కల వివరాలు.

మూడూ ఫీట్లవి 06 మొక్కలు

నాలుగు ఫీట్ల 40 మొక్కలు

ఐదు ఫీట్లవి 107 మొక్కలు

ఆరు ఫీట్లవి 06 మొక్కలు

ఏడు ఫీట్ల 01 మొక్క మొత్తం 160 మొక్కలు లభ్యమైనట్టు, వాటి విలువ బహిరంగ మార్కెట్లో 16 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైన్ నెంబర్ 329/2025, u/sec 8(b) r/w 20 (b)(I) of NDPS act తో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. గంజాయి పండిస్తున్న వారి పట్ల కేసులో నమోదు చేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా జిల్లా కలెక్టర్ గారికి నివేదికలు పంపనున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఇంత భారీ ఎత్తున గంజాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించినటువంటి రూరల్ సీఐ కె ఫణి ధర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్, సిబ్బంది మంగల్ సింగ్, విటల్ మరియు సురేష్ లను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె ఫనిధర్ మరియు ఎస్ఐ విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్



తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలు 2025,అక్టోబర్ 8,9 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జరిగాయి ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా నూతన ఎన్నుకోవడం జరిగింది

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 9: తెలంగాణ బిల్డింగ్ & అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలు అక్టోబర్ 8, 9 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న ఆదిలాబాద్ జిల్లా రిపోర్ట్ ప్రవేశపెట్టి మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల్లో చాలా మంది వెల్ఫేర్ బోర్డు కార్డులను రిన్యువల్ చేయలేదు. వారికి రిన్యువల్ సదుపాయం కల్పించి, వెల్ఫేర్ బోర్డు ద్వారా అందే ప్రయోజనాలు కార్మికుల ఖాతాల్లో నేరుగా జమ చేయాలి," అని అన్నారు. భవన నిర్మా కార్మికుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకొని తక్షణ పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు స్కీమ్లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు ౦ మహాసభ తీర్మానం మహాసభలో ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు వంగూరు రాములు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాష్ట్ర కార్యదర్శి కె. జంగయ్య బలపరిచారు. తీర్మానంలో – వెల్ఫేర్ బోర్డు స్కీమ్లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 12ను వెంటనే సవరించాలి. ప్రయివేటు బీమా కంపెనీలకు కట్టబెట్టిన రూ. 346 కోట్లు తిరిగి బోర్డులో జమ చేయాలి. వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి. ప్రభుత్వమే కంపెనీ ద్వారా కాకుండా సంక్షేమ పథకాలను నేరుగా అమలు చేయాలి. 1996 భవన నిర్మాణ కార్మిక చట్టం ప్రకారం అడ్వైజరీ కమిటీని నియమించి, ఆ కమిటీ నిర్ణయాల ప్రకారమే బోర్డు నిధులను వినియోగించాలి. మహాసభలో ప్రసంగించిన నేతలు తెలిపారు ౦ తెలంగాణ ఏర్పడినప్పటి నుండి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తమకు ఇష్టమైన విధంగా వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర శాఖలకు మళ్లిస్తున్నాయి.

ఇది కార్మికుల హక్కులపై దాడి లాంటిది. అలా చేయకూడదు. 2009 నుండి 2025 సెప్టెంబర్ వరకు వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకున్న భవన నిర్మాణ కార్మికుల సంఖ్య 27,35,693. ఇందులో ప్రస్తుతం రిన్యువల్ చేసి అర్హత పొందిన వారు 15,14,606 మంది మాత్రమే.

ఇంకా 12,20,119 మంది కార్మికులు కార్డులను రిన్యువల్ చేయలేదు. వారి కార్డులు తక్షణమే రిన్యువల్ చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పసుపుల లావణ్య, జిల్లా నాయకులు పసుపుల సంతోష్, రాము, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలందరూ కలిసి పనిచేయాలి

తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు నిర్దేశించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో గురువారం తిమ్మాజిపేట మండలంలోని నేరళ్ళపల్లి గ్రామంలో అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తిమ్మాజిపేట మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి, ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అవుతుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.

# సొంతగూటికి చేరిన ఉద్యమ కారుడు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రగన్ రెడ్డి

## కల్తీ కాంగ్రెస్ లో కలవలేము..ఉద్యమ కారులను సొంతగూటికి చేరవేర్చిన వడూర్ దశరత్..ఉద్యమ పార్టీలోనే సుఖం సంతోషం..గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు భాస్కర్ రెడ్డి మరియు పిప్రి మాజీ సర్పంచ్ రగన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్తీ కాంగ్రెస్ లో కలవలేమని ప్రతిపక్షంలో ఉన్నా సొంత గూడు, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పార్టీనే సుఖంగా ఉంటుందని తిరిగి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఉద్యమంతో తెలంగాణనే సాధించిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలోనే క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# కాళీ అవుతున్న జాతీయ పార్టీలు

## బీఆర్ఎస్ లో చేరిన గోల్లఘాట్ బిజెపి,కాంగ్రెస్ నాయకులు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గ్రామానికి చెందిన జాతీయ బిజెపి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు కేమ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో గొల్లఘాట్ బిజెపి గ్రామ అధ్యక్షులు టేకామ్ గణేష్, ఉపాధ్యాక్షులు ఆత్రం కిరణ్, టేకామ్ వంగు, యూత్ ప్రెసిడెంట్ మాడవి ప్రభాస్, గవ్వల అఖిల్, ఆత్రం లాలూ మరియు కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ సిరాజ్, ప్రమోద్, సరోజ్, అవినాష్, సాయి, ఉమేష్, యువరాజ్, చంద్రప్రకాశ్, ఆత్రం లాత బాయి, సంగీత, నవీన, గీత, మంగళ బాయి, రాంబాయి ఉన్నారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేశాయని అభివృద్ధి చేసే పార్టీ ఎప్పటికైనా బీఆర్ఎస్ పార్టీనే అని నమ్మి అనిల్ జాదవ్ అడుగుజాడల్లో నడవడానికే పార్టీలో చేరమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కార్యకర్తల వల్లే నాయకత్వం బలపడుతుందని, ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగయ్య, వినోద్, స్వామి,అశోక్ తదితరులు ఉన్నారు.

# గులాబీ మయమైన వాగ్ధారి, మాదాపూర్ గ్రామాలు

## ఏకతాటిగా బీఆర్ఎస్ లో చేరిక..స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కు భారీ మెజారిటీ అందిస్తాం



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని వాగ్ధారి, మాదాపూర్ గ్రామాలు గులాబీ మయమయ్యాయి. గ్రామస్తులంతా ఏకతాటిపై బీఆర్ఎస్ లో చేరారు. గ్రామమంతా ఏకమై కేసీఆర్ వెంట ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వెంటే కాదులుతామని నిర్ణయించుకొని పార్టీలో చేరిన గ్రామస్తులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కేసీఆర్ సాధ్యమని అన్నారు. అందుకొరకె అందరం ఏకతాటిపై బీఆర్ఎస్ లో చేరమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి చెసే పార్టీతోనే గ్రామాలు ముంపుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బోథ్ ఆదివాసీ ముద్దుబిడ్డ ఆత్రం సుశీల

## కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా - ఆత్రం సుశీల



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ మహిళలకు పెద్ద పీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం, ఇందిరా మహిళా శక్తి సంబురాలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు, మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు – ఆడే గజేందర్

సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు ఇందిరా శక్తి క్యాంటీన్ లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి చాలా కార్యక్రమాలు చేస్తున్నాం అధికారంలో ఉన్నపుడే ఏమి చేయని బిఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్షంలో ఏం చేస్తారని మాయమాటలు చెప్పడం తప్ప వారు చేసేదేమీ లేదు వారిని ప్రజలు నమ్మే పరిస్థితి కూడా లేదు – బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో బోథ్ ఆదివాసీ ముద్దుబిడ్డ ఆత్రం సుశీల కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆమెతో పాటు మరి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇందిరా శక్తి క్యాంటీన్ లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ బిజెపి నేతలు

## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి రూరల్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 09 మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ భారతీయ జనతా పార్టీలకు చెందిన సుమారు 100 గిరిజన నాయకుల సంఘం ఒడ్డెర సంఘం నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని వారికి సూచించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజి రెడ్డి . చిట్టాపూర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్. చిరంజీవి. మహేష్. రవి. మోహన్ రావు. మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

వనపర్తి : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్లాలోని మరికుంట ప్రాంగణంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, అక్టోబర్ 11న నిర్వహించుకునే అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం, ఫోక్స్ చట్టం గురించి తెలియజేశారు. మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు, మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు.

# ప్రభావవంతంగా కొనసాగిన "నారిశక్తి" కార్యక్రమంలి

## నారి శక్తి.. నిర్మల్ పోలీసింగ్ లో మహిళా మైలురాయి - బ్లూ కోర్ట్స్, డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో ప్రతీ వారం లాగే కూడా "నారిశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి "నారిశక్తి" కార్యక్రమంలో భాగంగా, నిన్న మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు.

విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి,

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సీఈ కార్యాలయం ఎదుట ఉద్యోగుల ఆందోళన



వనపర్తి :అమృత్ తెలంగాణ: వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి జోగులాంబ గద్వాల జిల్లాలకు సంబంధించిన నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయం ( యూనిట్ కార్యాలయం ) ఎదుట ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ కార్మికులు గురువారం ఆందోళనకు దిగారు. కారుణ్య నియామకాలు, అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించాలని, డి సి ఈ వైఖరిని మార్చుకోవాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవో కేంద్ర కార్యదర్శి ఎన్ భీమన్న, టీఎన్జీవో వనపర్తి జిల్లా అధ్యక్షులు అశోక్, టీఎన్జీవో గద్వాల జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, కోశాధికారి విష్ణు ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. నీటి పరుదల శాఖ సీఈ కార్యాలయంలో రెండు మూడేళ్లుగా కారుణ్య నియామకాలు చేపట్టడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా, ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ నారాయణపేట జిల్లాలకు సంబంధించిన యూనిట్లలోనూ కారుణ్య నియామకాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారని తెలిపారు.

కానీ వనపర్తి గద్వాల జిల్లాలకు చెందిన యూనిట్ కార్యాలయంలో డిసిఈ వెంకటరెడ్డి నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ పనులు జరగడం లేదని, ఫైల్ ముందరికి వెళ్ళనీయడం లేదని ఘాటుగా విమర్శించారు. పదోన్నతులు కారుణ్య నియామకాల విషయమై యూనియన్ నాయకులు ఎవరైనా యూనిట్ కార్యాలయానికి వస్తే ఇష్టానుసారంగా, అసభ్యకరంగా పై స్థాయిలో ఉండి అధికారులు మాట్లాడుతున్నారని తోటి ఉద్యోగులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్ల కాలం నుంచి ఉద్యోగులు చనిపోతే ఆ కుటుంబంలోని వ్యక్తులకు కారుణ్య నియామకం కింద ఇవ్వాల్సిన ఉద్యోగాలను ఇవ్వకుండా పెండింగ్లోనే పెడుతున్నారని తెలిపారు. మూడేళ్ల నుంచి కారుణ్య నియామకాలు చేపట్టక పోవడమే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. 98 జీవో ప్రకారం కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని పదేపదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని చెప్పారు. సీఈ, డిసి ఈల నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగుల ప్రమోషన్లు నిలిచిపోయాయని అన్నారు.

చనిపోయిన వారి కుటుంబాల లో కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు దినసరి కూలీలుగా వెళ్లి పనిచేస్తూ పిల్లలను పోషించలేని స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయానికి వస్తే ఉద్యోగుల సమస్యలపై మాట్లాడిన కిందిస్థాయి ఉద్యోగులను వేధింపులకు గురి చేయడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటివి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 యూనిట్లలో సమస్యలకు నిలయంగా మారింది కేవలం ఈ ఒక్క యూనిటీ అని పేర్కొన్నారు. తన భర్త చనిపోయిన ఒక మహిళ దాదాపు రెండేళ్లుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కార్యాలయం చుట్టూ నాయకుల చుట్టూ తిరుగుతున్న పై స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. దాదాపు రెండు మూడు నెలలుగా డి సి ఈ కార్యాలయం బెంచ్ పై ఫైళ్లను పెట్టినప్పటికీ సాకులు చూపుతూ 10 నిమిషాల్లో పెట్టాల్సిన సంతకాలను పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

మిగతా యూనిట్లలో ఉద్యోగులు ఎవరైనా రిటైర్మెంట్ అయితే అదే రోజు అర్హులకు పదోన్నతులు కల్పించిన సందర్భాలు ఉన్నాయని, అవసరమైతే వాటి ప్రొసీడింగ్స్ కూడా తెప్పించి అధికారులకు చూయిస్తామని వాగ్వివాదానికి దిగారు. హైదరాబాదులో ఉన్న కార్యాలయాన్ని వనపర్తి యూనిట్ కార్యాలయానికి అనుసంధానం చేయాలని, వర్క్ డివిజన్ చేసి పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వనపర్తి యూనిట్ పరిధిలో 15 నుంచి 20 మందికి కారుణ్య నియామకాలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. అలాగే జీవో నెంబర్ 98 ప్రకారం దాదాపు 50 మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న లిస్టుల ప్రకారమే దాదాపు 20 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాల్సి ఉందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ నియామకాలతో పాటు పదోన్నతులు కల్పించకపోతే కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. రెండు మూడేళ్లుగా కారుణ్య నియామకానికి అర్హత ఉండి కేటాయించని వారికి పాత తేదీల ప్రకారమే వారికి అపాయింట్మెంట్ ఇవ్వాలని, తద్వారా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరిస్తా : సీఈ నాగేందర్

నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయానికి రెగ్యులర్ సీఈ లేకపోవడం కారణంగా కారుణ్య నియామకాలు పదోన్నతులు ఆగిపోయిన విషయం తనకు తెలియదని ఈసీ నాగేందర్ తెలిపారు. త్వరలోనే కారుణ్య నియామకాలన్నీ చేపట్టి సమస్యలన్నీ పరిష్కరిస్తానని సీఈ నాగేందర్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ చార్టెడ్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డి కృష్ణయ్య, నీటిపారుదల శాఖ పరిధిలోని వనపర్తి, గద్వాల జిల్లాల ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ములేకే కాంగ్రెస్ రిజర్వేషన్ల డ్రామా :చల్లా ధర్మారెడ్డి



పరకాల :అమృత్ తెలంగాణ: స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసంచేస్తున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మాయ మాటలు చెప్పి గతంలో బిసిలను మోసం చేసి గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్. ఇప్పుడు కూడా అదే మోసంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో లభిపొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారు. వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి,అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలి. ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని,వారి చేతుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన శ్రావణిని అభినందించిన ప్రగతి యాజమాన్యం




పాలకుర్తి :అమృత్ తెలంగాణ: నీట్ ప్రవేశ పరీక్షలు ప్రతిభను కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించిన మండలంలోని తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రావణిని ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వర్రావు బుధవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మెడికల్ సీటు సాధించిన ప్రగతి విద్యార్థిని శ్రావణి జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ప్రగతి విద్యానిలయంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రావణి ఎంబిబిఎస్ లో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. శ్రావణి, తండ్రి నాగరాజు లను ఘనంగా పాఠశాల ప్రిన్సిపాల్ సన్మానించారు. శ్రావణి మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందని, పాఠశాల స్థాయిలో అందించిన బేసిక్స్ ఆమె ఎదుగుదలకు ఉపయోగ పడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమెకు ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఈ కార్యాలయం ఎదుట ఉద్యోగుల ఆందోళన



వనపర్తి :అమృత్ తెలంగాణ: వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి జోగులాంబ గద్వాల జిల్లాలకు సంబంధించిన నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయం ( యూనిట్ కార్యాలయం ) ఎదుట ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ కార్మికులు గురువారం ఆందోళనకు దిగారు. కారుణ్య నియామకాలు, అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించాలని, డి సి ఈ వైఖరిని మార్చుకోవాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవో కేంద్ర కార్యదర్శి ఎన్ భీమన్న, టీఎన్జీవో వనపర్తి జిల్లా అధ్యక్షులు అశోక్, టీఎన్జీవో గద్వాల జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, కోశాధికారి విష్ణు ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. నీటి పరుదల శాఖ సీఈ కార్యాలయంలో రెండు మూడేళ్లుగా కారుణ్య నియామకాలు చేపట్టడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా, ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ నారాయణపేట జిల్లాలకు సంబంధించిన యూనిట్లలోనూ కారుణ్య నియామకాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారని తెలిపారు.

కానీ వనపర్తి గద్వాల జిల్లాలకు చెందిన యూనిట్ కార్యాలయంలో డిసిఈ వెంకటరెడ్డి నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ పనులు జరగడం లేదని, ఫైల్ ముందరికి వెళ్ళనీయడం లేదని ఘాటుగా విమర్శించారు. పదోన్నతులు కారుణ్య నియామకాల విషయమై యూనియన్ నాయకులు ఎవరైనా యూనిట్ కార్యాలయానికి వస్తే ఇష్టానుసారంగా, అసభ్యకరంగా పై స్థాయిలో ఉండి అధికారులు మాట్లాడుతున్నారని తోటి ఉద్యోగులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్ల కాలం నుంచి ఉద్యోగులు చనిపోతే ఆ కుటుంబంలోని వ్యక్తులకు కారుణ్య నియామకం కింద ఇవ్వాల్సిన ఉద్యోగాలను ఇవ్వకుండా పెండింగ్లోనే పెడుతున్నారని తెలిపారు. మూడేళ్ల నుంచి కారుణ్య నియామకాలు చేపట్టక పోవడమే అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. 98 జీవో ప్రకారం కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని పదేపదే కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని చెప్పారు. సీఈ, డిసి ఈల నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగుల ప్రమోషన్లు నిలిచిపోయాయని అన్నారు.

చనిపోయిన వారి కుటుంబాల లో కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు దినసరి కూలీలుగా వెళ్లి పనిచేస్తూ పిల్లలను పోషించలేని స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయానికి వస్తే ఉద్యోగుల సమస్యలపై మాట్లాడిన కిందిస్థాయి ఉద్యోగులను వేధింపులకు గురి చేయడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటివి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 యూనిట్లలో సమస్యలకు నిలయంగా మారింది కేవలం ఈ ఒక్క యూనిటీ అని పేర్కొన్నారు. తన భర్త చనిపోయిన ఒక మహిళ దాదాపు రెండేళ్లుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కార్యాలయం చుట్టూ నాయకుల చుట్టూ తిరుగుతున్న పై స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. దాదాపు రెండు మూడు నెలలుగా డి సి ఈ కార్యాలయం బెంచ్ పై ఫైళ్లను పెట్టినప్పటికీ సాకులు చూపుతూ 10 నిమిషాల్లో పెట్టాల్సిన సంతకాలను పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

మిగతా యూనిట్లలో ఉద్యోగులు ఎవరైనా రిటైర్మెంట్ అయితే అదే రోజు అర్హులకు పదోన్నతులు కల్పించిన సందర్భాలు ఉన్నాయని, అవసరమైతే వాటి ప్రొసీడింగ్స్ కూడా తెప్పించి అధికారులకు చూయిస్తామని వాగ్నివాదానికి దిగారు. హైదరాబాదులో ఉన్న కార్యాలయాన్ని వనపర్తి యూనిట్ కార్యాలయానికి అనుసంధానం చేయాలని, వర్క్ డివిజన్ చేసి పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వనపర్తి యూనిట్ పరిధిలో 15 నుంచి 20 మందికి కారుణ్య నియామకాలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. అలాగే జీవో నెంబర్ 98 ప్రకారం దాదాపు 50 మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న లిస్టుల ప్రకారమే దాదాపు 20 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాల్సి ఉందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ నియామకాలతో పాటు పదోన్నతులు కల్పించకపోతే కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. రెండు మూడేళ్లుగా కారుణ్య నియామకానికి అర్హత ఉండి కేటాయించని వారికి పాత తేదీల ప్రకారమే వారికి అపాయింట్మెంట్ ఇవ్వాలని, తద్వారా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరిస్తా : సీఈ నాగేందర్

నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయానికి రెగ్యులర్ సీఈ లేకపోవడం కారణంగా కారుణ్య నియామకాలు పదోన్నతులు ఆగిపోయిన విషయం తనకు తెలియదని ఈసీ నాగేందర్ తెలిపారు. త్వరలోనే కారుణ్య నియామకాలన్నీ చేపట్టి సమస్యలన్నీ పరిష్కరిస్తానని సీఈ నాగేందర్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ చార్టెడ్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డి కృష్ణయ్య, నీటిపారుదల శాఖ పరిధిలోని వనపర్తి, గద్వాల జిల్లాల ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం..




వేములవాడ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో, రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పీఓ, ఏపీఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.


# జగిత్యాల ఆర్డీవో కార్యాలయ సామాగ్రి జప్తు చేసిన కోర్టు

జగిత్యాల .అమృత్ తెలంగాణ: రైల్వే లైను కోసం తీసుకున్న భూములకు రైతులకు పరిహారం చెల్లించకపోవడంతో కోర్టు సీరియస్ అయింది. ఈ మేరకు జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలోని సామాగ్రిని కోర్టు ఆదేశాలతో సిబ్బంది జప్తు చేశారు. పెద్దపల్లి – నిజామాబాద్ రైల్వే లైన్ కోసం జగిత్యాల పరిధిలో రైతుల నుంచి సుమారు 100 ఎకరాల భూమిని 23 ఏళ్ల క్రితం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఎకరాకు లక్ష 30 వేల రూపాయలు చొప్పున రైతులకు నష్టపరిహారం అప్పటి ప్రభుత్వం చెల్లించింది. అయితే విలువైన భూములు కావడంతో రైతులు నష్టపోతున్నామని సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో 2010లో సివిల్ కోర్టు రైతులకు ఎకరాకు 10 లక్షల నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆర్డీవో హైకోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన న్యాయస్థానం 2014లో ఎకరాకు 15 లక్షల నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరోసారి ఆర్డీవో ప్రభుత్వం తరపున 2018లోసుప్రీంకోర్టుకు వెళ్ళగా సర్వోన్నత న్యాయస్థానం సివిల్ కోర్టు ఉత్తర్వుల మేరకు ఎకరాకు 10 లక్షల నష్టపరిహారంతో పాటు ఇతరత్రా చార్జీలను రైతులకు నష్టపరిహారంగా ఇవ్వాలని స్పష్టం చేసింది.ఇంతవరకు రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకపోవడంతో బాధిత రైతులు కోర్టును ఆశ్రయించగాఆగ్రహం వ్యక్తం చేసిన సివిల్ కోర్టు గురువారంజగిత్యాల ఆర్డీవోకార్యాలయంలోనిసామాగ్రిని జప్తు చేసింది.

# మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల అమృత్ తెలంగాణ: సిఐటియు ఆధ్వర్యంలో బి. వై. నగర్ లోని కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ లో సిరిసిల్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అక్టోబర్ 14 ,15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ꠂ% ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 5 వ. మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు సూరం పద్మ , శ్రీరాముల రమేష్ చంద్ర , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాసారపు శంకర్ , సుల్తాన్ నర్సయ్య , రెడ్డిమల్ల రాజయ్య , ఏల్పుల బాలయ్య , బాబా కిషన్ , శ్రీనివాస్ , మల్లేశం మమత , లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడిస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?




రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com